క్లుప్తంగా

వీల్ చైర్ బహూకరణ



ఉమను సన్మానిస్తున్న అశోక్, తదితరులు

హుజూర్‌నగర్ : ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన గుంటి ఉమకు పట్టణానికి చెందిన పేరూరి అశోక్ శుక్రవారం వీల్‌చైర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఆకుల రాము, వీరాంజనేయులు, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

గరిడేపల్లి : మండలంలోని తాళ్లమల్కాపురంలో శుక్రవారం ముత్యాలమ్మ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ, కనకదుర్గమ్మకు బోనాలు సమర్పించి పూజలు చేశారు.

ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

మఠంపల్లి : దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజల బాగోగుల కోసం వారిపై ఆర్థికభారం తగ్గించేందుకు జీఎస్టీ స్లాబులను తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మఠంపల్లిలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా నాయకుడు బానోతు రంగానాయక్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు దుండిగాల ఎల్లయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రావుల హుస్సేన్‌గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆరాల సైదులు, హుస్సేన్‌నాయక్, ఆరాల అంజి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

నేరేడుచర్ల : వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన చేపట్టబోయే సూర్యాపేట కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు కోరారు. శుక్రవారం నేరేడచర్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు అందిస్తామని చెప్పి నేటికీ అందించలేదని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు ఆరోగ్య భరోసా కల్పించాలని, సంవత్సరానికి రెండు వందల రోజులు పని కల్పించి వారికి రోజుకు రూ.700 చెల్లించాలన్నారు.

గిరిజన తండాల్లో సీపీఎం సర్వే



భీల్యానాయక్‌తండాలో సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

మఠంపల్లి : మండలంలోని భీల్యానాయక్‌తండా, నిమ్మతండా, జామ్లాతండాల్లో సీపీఎం నాయకులు శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. గిరిజన తండాల ప రిస్థితి, గిరిజన కుటుంబాల స్థితిగతులపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు. 33 గిరిజన కుటుంబాలకు ఇళ్లు లేవని, తండాల్లో సీసీరోడ్లు లేక వీధులు బురదమయంగా ఉన్నాయని, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేంతవరకు సమరశీల పోరాటాలు చేస్తామన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పాండునాయక్, మండల కార్యదర్శి మాళోతు బాలు, మండల నాయకులు హరియా, సుక్యా, శ్రీనునాయక్, జ్యోతిబాయి పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మునగాల : మండలంలోని తాడువాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఉదయం 11గంటలకు సంఘం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సొసైటీ పర్సనల్ ఇంచార్జి వి.ఇందిర, ఇన్‌చార్జి కార్యదర్శి చందా ప్రవీణ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గత సమావేశపు తీర్మానాలు, 51 ఎంక్వైరీ నివేదికను ఆమోదించడం, స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మధ్యకాలిక వాయిదా మీరిన రుణాలపై లీగల్ చర్యలు తీసుకునే అంశం, పర్సనల్ ఇన్‌చార్జి అనుమతితో ఇత ర విషయాలను చర్చించనున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఘనంగా గణేషుడి నిమజ్జనోత్సవం

వినాయక చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథుల శోభాయాత్ర శుక్రవారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో వైభవంగా జరిగింది. డప్పుచప్పులు, మేళతాళాలతో మహిళల కోలాట ప్రదర్శనల నడుమ వినాయకులను ఊరేగింపుగా తీసుకెళ్లి కృష్ణానదితో పాటు చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. ముందుగా మండపాల వద్ద గణపయ్య లడ్డూ వేలం పాట వేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడ : శోభాయాత్రలో గణేష్ విగ్రహాలకు స్వాగతం పలుకుతున్న ఉత్సవ కమిటీ సభ్యులు



హుజూర్‌నగర్ : గణేష్‌నగర్‌లో శోభాయాత్రలో కోలాటం వేస్తున్న మహిళలు



కోదాడ పెద్దచెరువులో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు



కోదాడ : భవానీనగర్‌లో పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, తదితరులు



గరిడేపల్లిలో గణనాథుల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు



కోదాడ : వినాయకుడి ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న మహిళలు



చిలుకూరులో..



హుజూర్‌నగర్ : తిలక్‌నగర్‌లో పూజలో పాల్గొన్న భక్తులు



మునగాలలో..



గరిడేపల్లిలో..



దొండపాడులో కారుపై వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తుడు



మేళ్లచెరువు : చింతలపాలెం మండలం గుడిమల్కాపురంలో..



కోదాడ : వినాయకుడి విగ్రహ ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న భక్తులు



మఠంపల్లిలో గణేష్ శోభాయాత్రలో హారతులతో ఆర్యవైశ్య మహిళలు

కృష్ణానది వద్ద నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

పాలకవీడు : మండలంలోని మహంకాళిగూడెంలో కృష్ణానది పుష్కరఘాట్ వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను సీఐ చరమందరాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నిమజ్జన సమయంలో తోపులాట చోటుచేసుకోకుండా చూడాలన్నారు. క్రమ పద్ధతిలో విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. ఘాట్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, వైద్య సదుపాయం, రాత్రి వేళలో లైటింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. పిల్లలు, మహిళలను నదిలోకి దిగనివ్వొద్దని సూచించారు. స్థానిక రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్సై కోటేష్, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.



మహంకాళిగూడెంలో కృష్ణానది వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ చరమందరాజు

వినాయక మండపం వద్ద అన్నదానం



చిలుకూరులో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ సురేష్‌రెడ్డి



నడిగూడెం : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరపతమ్మ

నడిగూడెం : వినాయక చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో వడ్డెర గన్ను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, దేరవంగుల వీరన్న, పల్లపు శ్రీను, పల్లపు గోపాల్, పల్లపు వీరబాబు, గుండు విజయరామారావు, పందిరి లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని ప్రతిష్ఠించిన పలు గణనాథుల వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చిలుకూరులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని ఎస్‌ఐ సురేష్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా గణపతికి పూజలు చేశారు. పలు గ్రామాల్లో గణేష్ శోభాయాత్ర, నిమజ్జనాలను ఘనంగా జరిపారు. బేతవోలు వీర్లదేవి చెరువు వద్ద విగ్రహాల నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రూ.1.80 లక్షలు పలికిన వినాయకుడి లడ్డూ

హుజూర్‌నగర్ : పట్టణంలో గణేష్ లడ్డూ రికార్డు స్థాయిలో రూ.1.80 లక్షల ధర పలికింది. పట్టణంలోని మూడో వార్డులో ఏర్పాటు చేసిన గణేషుని వద్ద తొమ్మిది రోజులు పూజలందుకున్న దాదాపు 36 కేజీల లడ్డూను వేలం వేయగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి రూ.1.80 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి లడ్డూను మేళతాళాలతో ఊరేగింపుగా ఇంటికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : లడ్డూ దక్కించుకున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి, కుటుంబసభ్యులు

యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

గరిడేపల్లి : రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సరిపడా యూరియా అందించలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం గతంలో రైతు శ్రేయస్సే లక్ష్యంగా పని చేసిందన్నారు. రేవంత్‌రెడ్డి గంటకో మాట పూటకో తీరుగా మాట్లాడుతూ రైతుల సమస్యలపై అవగాహన లేకుండా ప్రవరిస్తున్నాడని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ దొందుదొందేనన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, కడియం వెంకట్‌రెడ్డి, కేఎల్ఎన్ రెడ్డి, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కీత రామారావు, మండవ నాగేశ్వరరావు, పెండెం వీరయ్య గౌడ్, ఆనంద్‌బాబు, చామకూరి అంజి, గోపాల్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఒంటెద్దు నర్సింహారెడ్డి

ప్రసాద్ కుటుంబానికి పరామర్శ..

మండలంలోని కొత్తగూడెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ కుటుంబ సభ్యులను శుక్రవారం ఒంటెద్దు నర్సింహారెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు అనాథ వృద్ధులకు ఆశ్రయం

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఆరుగురు అనాథ వృద్ధులకు ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ ఆశ్రయం కల్పించి మానవత్వం చాటుకున్నారు. వివరాలు.. సూర్యాపేట పట్టణ పరిధిలోని కుడకుడ రోడ్డులో గల అన్నపూర్ణ ఛారిటబుల్ ట్రస్టులో గత కొంతకాలంగా కొందరు అనాథ వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారు. కాగా ఇటీవల జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి సదరు ట్రస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ట్రస్టులో సౌకర్యాల కొరతతో పలువురు వృద్ధులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వారు గుర్తించారు. దీంతో సదరు ట్రస్టును మూసివేసి అందులో ఉన్న అనాథ వృద్ధులను పలు ప్రాంతాలలో ఉన్న ఆశ్రమాలకు తరలించాలని ఐసీడీఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీంతో అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టులో ఆశ్రమం పొందుతున్న వృద్ధులు లక్ష్మీనరసమ్మ(75), లక్ష్మి(70) కొండా మరియమ్మ(70), లక్ష్మమ్మ(65), గన్నా లక్ష్మి(67)లను ఐసీడీఎస్ అధికారులు శుక్రవారం ముకుందాపురం శివారులో ఉన్న ఇందిర అనాథ వృద్ధాశ్రమానికి తరలించారు. ఇదిలా ఉండగా కోదాడ మండలం కందిబండ గ్రామానికి చెందిన రాములమ్మ (70) అనే వృద్ధురాలి కుమార్తె మృతి చెందడంతో ఆమె అనాథ అయింది. దీంతో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ ఆదేశాల మేరకు వృద్ధురాలిని ఆశ్రమానికి తరలించారు.

ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

గరిడేపల్లి : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వెలిదండ, కుత్బుషాపురం, గడ్డిపల్లి, పోనుగోడు, అప్పన్నపేట, కీతవారిగూడెం, రాయినిగూడెం, కట్టవారిగూడెం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై ఆయన రైతు చైతన్య యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్ట్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు పక్కన గల ఒక ఇంటి వరండాలో గురువారం రాత్రి పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. సీఐ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద రూ.22 వేల నగదు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- మృతుడు కాపుగల్లు వాసి

తల్లాడ : ఖమ్మం జిల్లా తల్లాడ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. తల్లాడకు చెందిన మాధవరపు సైదులు (36) ద్విచక్ర వాహనంపై రామానుజవరం వెళ్లి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సైదులు స్వగ్రామం కోదాడ మండలం కాపుగల్లు గ్రామం కాగా, కొంతకాలంగా తల్లాడలో క్షౌ రవృత్తితో జీవనం సాగిస్తున్నాడు.


యూరియా కష్టాలు



పెంచికల్‌దిన్నలోని పీఏసీఎస్ వద్ద యూరియా కోసం బారులుతీరిన రైతులు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న పీఏసీఎస్ వద్ద యూరియా కోసం రైతులు శుక్రవారం ఉదయం నుంచే బారులుతీరారు. రైతులు గంటలతరబడి క్యూలైన్‌లో నిరీక్షించగా పట్టాదారు పాసు పుస్తకంపై ఒక్కో రైతుకు రెండు యూరియా బస్తాలు పంపిణీ చేశారు.

అన్నిదానాల కన్నా రక్తదానం గొప్పది



రక్తదానం చేస్తున్న యువకులు

కోదాడ : అన్నిదానాలకన్నా రక్తదానం గొప్పదని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రతిభ బ్లూమ్స్ స్కూల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ముక్తిఅపార్‌మౌలానా, షేక్ అలీ జహీర్, సిరాజ్ మౌలానా, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం



హుజూర్‌నగర్ : రిటైర్డు ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ప్రభుత్వ పెన్షనర్లు



మోతె : హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో సన్మానం పొందిన ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : ప్రస్తుత సమాజంలో విలువలతో కూడిన విద్య అవసరమని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం మండల గౌరవ అధ్యక్షుడు, రిటైర్డ్ హెచ్‌ఎం అంకతి అప్పయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎల్.వెంకటేశ్వర్లు, ఉసా రవికుమార్, తుమ్మ విజయ్ మేరీ, పాదిల తెరిసా, శంభుని రాధాదుర్గ, బెల్లంకొండ రామలక్ష్మిను శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. సంఘ అసోసియేట్ అధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగులు ఎంబి దేవదానం, రఘునాథ్, నారపరాజు వెంకటేశ్వరరావు, ధర్మూరి వెంకటేశ్వర్లు, మొహినుద్దీన్, తాటి ప్రభాకర్ రెడ్డి, కేవీఎస్ మూర్తి, చంద్రయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ లోకానికి 'సర్వేపల్లి' ఆదర్శం

నేరేడుచర్ల : ఉపాధ్యాయ లోకానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, హరివిల్లు క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలో వేర్వేరుగా నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. యూసుఫ్, రామస్వామి, నాగార్జున, వెంకట్‌రెడ్డి, యూసుఫ్, నరసకుమారి, వీరవల్లి శ్రీలత, శ్రీధర్, జ్యోతి, శ్రవంతి, యూసుఫ్, సుజాత, వెంకట్‌రెడ్డి, రామస్వామి, అరుణ, శ్రవంతి, శ్రీకాంత్, రామ్మూర్తి ఉన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

హుజూర్‌నగర్ : పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వర సత్రంలో శుక్రవారం హుజూర్‌నగర్ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాసరావు, ఉప్పల రామకృష్ణ, చేపూరి నరసరావు, ముక్క సోమశేఖర్, రేవూరి శాంతిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆయా క్లబ్‌ల సభ్యులు కె.పాపారావు, వి.వెంకటేశ్వర్లు, ఝాన్సీరాణి వెంకటేశ్వర్లు, టి.ప్రవళిక హరీష్, లీల, శ్రీమన్నారాయణ, వి.వెంకయ్య, వి.నాగేశ్వరరావు, బి.రామారావు ఆకుల రాము, బి.శ్రీనివాసరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు సన్మానం...

టీచర్స్‌డేను పురస్కరించుకుని స్థానిక అంగన్‌వాడీ టీచర్ ఆకుల రజనీని స్థానికులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోతెలో..

మోతె : మండల వ్యాప్తంగా గల పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చైర్మన్ ఇండ్ల ధనమూర్తి, కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు, డైరక్టర్ ఇండ్ల అనిల్, ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని వీవీ హైస్కూల్‌లో 1986– 87 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి లెక్కల మాస్టార్ జనార్దన్‌రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి పాదాభివందనం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిలకల శ్రీనివాసరెడ్డి, మల్లికంటి బుచ్చయ్య, మిట్టపల్లి పూర్ణచందర్ రావు, సిగిరికొండు పేందర్, కన్నాటి నాగేందర్‌రెడ్డి, ముల్కా వెంకటరెడ్డి, జూలు వెంకటేశ్వర్లు, చీదెళ్ల శ్రీనివాసరావు, గాదె విక్టర్‌రెడ్డి, మోర్తాల కృష్ణారెడ్డి, తాతరాజు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



మఠంపల్లి : జనార్దన్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

ఉపాధ్యాయుడికి సన్మానం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మందుల రాంబాబును శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్‌లో ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర నాయకురాలు నాగమణి, జిల్లా అధ్యక్షుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



హుజూర్‌నగర్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వాసవి, వనిత క్లబ్‌ల సభ్యులు



నడిగూడెం : మందుల రాంబాబును సన్మానిస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు